జగ్జీవన్‌రామ్ విగ్రహానికి డిప్యూటీ సీఎం నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మహావీర్ సర్కిల్ నందు ఎన్నో అత్యున్నత పదవులు పొందిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కడప నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చైతన్య ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డిప్యూటీ సిఎం అంజాద్ భాషా కడప నగర మేయర్, వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు వినోద్, కార్పొరేటర్లు నాయకులు కే.బాబు, త్యాగరాజు, గరుడాద్రి, నారపు రెడ్డి సుబ్బారెడ్డి, బండి ప్రసాద్, శాంసన్, లక్ష్మి నారాయణ, రామ లక్ష్మణ రెడ్డి, లక్ష్మయ్య, షఫీ, బంగారు నాగయ్య, శివా నాయక్, తోట కృష్ణ, రామ చంద్రయ్య, సంపత్, చైతల్య, సంధ్య, బాదుల్ల, బాబు, మున్నా, రవి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లకు తగిన గుర్తింపు ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మార్కెట్ యార్డ్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లకు తగిన గుర్తింపు ఇవ్వాలని మార్కెట్ యార్డ్ నందు వున్న నీటి సమస్య తీర్చి, రైతులకు తగిన వసతులు కల్పించాలని ప్రతి ఆరు నెలలకు ఆడిట్ చూపాలని మార్కెట్ యార్డ్ ను లాభాల బాట పట్టించడానికి అధికారులు సహకారం ఇవ్వాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ గంగాదేవికి సెక్రటరీ బలంకిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మియ్య, డైరెక్టర్‌లు నాగయ్య, గోపాలకృష్ణ, రామకృష్ణ, అత్తావుళ్ళ, కృష్ణరెడ్డి, అమ్ములు, జయశ్రీ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అండతో 175 స్థానాలు సాధిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చెన్నూరు : రాష్ట్రంలో 87 శాతం ఓట్లతో మహిళల అడదం డలతో 175 స్థానాలు సాధిస్తామని కమలా పురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం చెన్నూరు లోని గ్రామపంచాయతీ ఆవరణం పార్కులో మూడవ విడత ఆసరా కార్యక్రమాన్ని ఏపిఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సికె దిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజుల రెడ్డి లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, వారికి పసుపు కుంకుమ పూసి సాగనంపటం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డిపై నమ్మకం ఉంచి రాబోవు ఎన్నికల్లో 175 స్థానాలు సాధించే విధంగా ప్రతి మహిళ వారి కుటుంబం లోని వారికి చెప్పి జగన్ ను గెలిపించే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి, పి రఘురామిరెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, గణేష్ రెడ్డి, డీసీఎంఎస్ ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, కొండపేట సర్పంచ్ తుంగా చంద్ర యాదవ్, కోఆప్షన్ మెంబర్ వారిష్, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు నారాయణరెడ్డి, కొండపేట యువ నాయకులు కేశవరెడ్డి, సాదక్, సర్పంచ్ కళ్యాణ్, నీలం గోవింద రెడ్డి, చంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై మాకు ఎలాంటి అసమ్మతి లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమలాపురం శాసన సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డిపై తమకు ఎలాంటి అసమ్మతి లేదని కమలాపురం నియోజకవర్గ నేతలు వల్లూరు అరవింద్ రెడ్డి, వంశీధర్రెడ్డి, నాగేంద్రా రెడ్డి, సీఎస్ నరేష్ రెడ్డిలు స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కడపలోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 3వ తేది సోమవారం వీరపునాయునిపల్లె మండలం గంగిరెడ్డిపల్లెలో వంశీధర్రెడ్డికి చెందిన తోటలో బోరులో నీళ్లు పడ్డాయని బంధువులు, స్నేహితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ పిలిచి విందు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ క్రమంలో శిబిరాలుగా విడిపోయి కూర్చోవడం జరిగిందన్నారు. దీన్ని కొన్ని పత్రికలు, మీడియాలో ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా వీరంతా సమావేశమైనట్లు వార్తలు ప్రసారం కావడం దురదృష్టకరమన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అంటే తమకు ఎనలేని అభిమానమన్నారు. ఎమ్మెల్యేతో తమకు ఎంతో సాన్నిహిత్యం ఉందని అందుకు మాపై అభియోగాలు చేయడం సరికాదు అన్నారు. 2024 లో మా ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి ని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రేపు పోట్లదుర్తిలో సహస్ర చంద్రదర్శన మహోత్సవం ఎంపీ రమేష్ ఇంట వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్‌నాయుడు స్వగృహంలో సహస్ర చంద్రదర్శన మహోత్సవ వేడుక ఘనంగా జరగనుంది. రమేష్ నాయుడు తండ్రి మునిస్వామి నాయుడు, తల్లి రత్నమ్మ దంపతులకు సహస్ర చంద్రదర్శన మహోత్సవ అభిషేకం జరుగనుంది. కార్యక్రమ నేపథ్యంలో పోట్లదుర్తి బ్రదర్స్‌గా పేరుగడించిన రమేష్‌నాయుడు, సురేష్‌నాయుడులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా బంధువులు, హితులు, సన్నిహితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వ్యాపార, రాజకీయ వర్గాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేశారు. ఆ మేరకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను సురేష్‌నాయుడు పర్యవేక్షిస్తున్నారు.

జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో మహావీర్ సర్కిల్ నందు బుదవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హరి రామ జోగయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని శంకరాపురంలో బుధ వారం కాపు సంక్షేమ సేన కడప జిల్లా కార్యాలయంలో కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ మంత్రి హరి రామజోగయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు జీవీ రమణ మాట్లాడుతూ కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు హరి రామయ్య జోగయ్య జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అనంతరం డాక్టర్ అక్కి శెట్టి స్నేహ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి బాబురావు రాయల్, జిల్లా యువసేన అధ్యక్షులు బిటెక్ బాబు, కడప నగర అధ్యక్షులు శ్రీనివాసులు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మాలే శివ, అక్కిసెట్టి శ్రీనివాసులు, చలపతి, రవి, ఏవి సుబ్బయ్య, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సతీష్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి హామీ: చైర్మన్ సుదీకర్‌రెడ్డి

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: తిరుపతి తరహాలోనే పులివెందల ఆలయాల అభివృద్ధికి తిరుపతి కలెక్టరు వెంకటరమణారెడ్డి హామీనిచ్చినట్లు శ్రీరంగనాథ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి కలెక్టరును ఆయనతో పాటు గ్లోబల్ బిజినెస్ స్టాటజీ అడ్వైజర్ సునీల్ కుమార్ రెడ్డిలు తిరుపతి కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం వారు మర్యాపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుపతి లో ఆలయాల అభివృద్ధి ఏ విధంగా జరిగిందో అదే విధంగా పులివెందుల జరుగుతున్న ఆలయాల అభివృద్ధి జరగాలన్న విషయం తాము కలెక్టరు దృష్టికి తీసుకెళ్లామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో, టీటీడీ చైర్మన్‌లతో చర్చించి ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని అలాగే పులివెందుల లో జరుగు తున్న టిటిడి కళ్యాణ మండపాన్ని తూర్పు ఆంజనేయ స్వామి గుడికి అనుసం ధానం చేసి తూర్పు ఆంజనేయస్వామి గుడి డెవలప్మెంట్ కు పూర్తి సహాయ సహకారాలు అందించాలనిక కలెక్టరును కోరామన్నారు. అన్ని విషయాలు తిరు మల తిరుపతి దేవస్థానం దృష్టి కీ తీసుకెళ్లి తప్పకుండా నా వంతుగా సహాయ సహకరాలు అందిస్తామని కలెక్టరు హామీనిచ్చినట్లు వారు వెల్లడించారు.

కలెక్టర్‌ను కలిసిన అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా.తవ్వా వెంకటయ్య

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మాతృ భాష సంరక్షించుకొనే క్రమంలో తెలుగు భాష అమలుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులు డా.తవ్వా వెంకటయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం సభ్యులుగా నియమితులయ్యాక డా.తవ్వా వెంకటయ్య తమ రాష్ట్ర అధ్యక్షులు పి.విజయ బాబు సూచన మేరకు కలెక్టర్ విజయరామరాజు ను బుధవారం సాహితీవేత్తలు సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు డా. సాయి ప్రసాద్ తో వెళ్లి కలిశారు. జిల్లాలో అధికార భాషగా తెలుగు అమలు అయ్యేలా తగు చర్యలు చేపట్టాలని ఆయన కలెక్టర్‌ని కోరారు. జిల్లాలో ప్రభుత్వేతర (ప్రైవేటు) ఆస్పత్రులు, పాఠశాలలు భోజనశాలలు (హొటల్లూ), దుకాణాలు అలానే అధికారుల హొదాను తెలియజేసే పేర్లు, అధికార వాహనాలు మొదలైనవన్నీ చాలా వరకు ఆంగ్లంలో మాత్రమే ఉన్నాయని వాటిపై తెలుగు పేర్లు ఉండేలాగా చర్యలు తీసుకోవాని కోరారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ అతి త్వరలోనే జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ నేతృత్వంలో జిల్లా స్థాయి అధికారుల సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన జిల్లాలో తెలుగు భాష అమలుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య రచనలను కలెక్టర్ అందజేశారు.

శివధనుర్భంగాలంకారంలో రాములవారి రాజసం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేది శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఏఈఓ గోపాలరావు, సూపరింటెండెంట్లు పి.వెంకటేశయ్య, ఆర్సీ సుబ్రహ్మణ్యం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక భరోసా వైఎస్ఆర్ ఆసరా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండలంలోని 475 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఇచ్చిన హామీలలో భాగంగా మూడో విడత రాష్ట్ర వ్యాప్తంగా 14,129కోట్లతో 25లక్షల మందికి డ్వాక్రా సంఘం మహిళలకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం పరిధిలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో మండలంలో ఉన్న స్వయం సహాయక సంఘాల గ్రూపులకు, అప్పుల కింద ఈ మండలానికి మూడో విడతలో 475గ్రూపు సంఘాలకు భాగంగా 3,0,2,65,22 రూపాయలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అక్కా చెల్లెమ్మల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సీఎం చిత్రపటానికి డ్వాక్రా సంఘాల మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, వెలుగు ఏపీఎం ప్రకాష్‌రావు, సీనియర్ సీసీ భాస్కర్, మహిళా సంఘం అధ్యక్షురాలు, వైకాపా మండల అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, కన్వీనర్ రాజానాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: మండలం లోని కాకులవరం సమీపంలోనీ బావిలోకి నలుగురు యువకులు ఈతకు వెళ్లి అందులో తిరుపతి దేవేంద్ర 17 అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. రాయచోటి మంగళ కాలనీకి చెందిన ఐదుగురు యువకులు ఆటోలు కాకులవరం సమీపంలోని ఓ బావికి మద్యం బాటిల్‌తో ఈతకు వచ్చారని పూర్తిగా మద్యం సేవించి ఈతాడారని అందులో కూడా దేవేంద్ర కూడా ఈత ఆడారని ఎంతసేపటికి బయటకు రాకపోవడం తో ఈ నలుగురు యువకులు గట్టిగా కేక వేయడంతో దీంతో చుట్టుపక్కల ఉన్న వారు బావి లోకి దిగి దేవేంద్రను గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దేవేంద్ర ఆచూకీ యిప్పటి వరకు కనిపించలేదని ఏ సమయమైన బయటకు తీస్తామని తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్ఐ

విశాలాంధ్ర-సిద్దవటం : వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు భాకరాపేట వైఎస్ఆర్సీపీ నాయకు లు నాగం నరసింహా రెడ్డి తెలిపారు. మండలంలోని భాకరాపేటలోని బస్ స్టాప్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిద్దవటం ఎస్సై తులసి నాగ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమైన విషయమన్నా రు. ఈ కార్యక్రమంలోనాగం నరసింహా రెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ యేకుల రాజేశ్వరి రెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ మురళి, పాల్గొన్నారు.

కాజల్ అగర్వాల్ గెస్ట్‌గా సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం ఈ ఆదివారం జీ తెలుగులో !

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ జీ తెలుగులో! ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్‌తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీపడనుంది. ప్రతిభ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం గల ఈ పదిమంది మహిళామణులు తామేంటో నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈ కార్యక్రమానికి ఎవర్‌గ్రీన్ ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ మాచిరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు సూపర్ క్వీన్ 2 రియాలిటీ షో మాత్రమే కాదు, మహిళా శక్తికి జరిగే పట్టాభిషేకం. వినోదభరితమైన టాస్కు, స్ఫూర్తివంతమైన ప్రదర్శనలతో షో ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగుతుంది. జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని విజయపథంలో నిలిచిన పదిమంది మహిళల ప్రయాణం మరెందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. సూపర్ క్వీన్ 2 టైటిల్ కోసం జరిగే సమరాన్ని ఆరంభించేందుకు టాలీవుడ్ సూపర్ క్వీన్ కాజల్ అగర్వాల్ అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ "ఈ ప్రపంచంలో ప్రతి మహిళ ఒక సూపర్ క్వీన్. 10 మంది మహిళలు అందం, తెలివితేటలతో పోటీపడే షో ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉంది. సూపర్ క్వీన్ 2 ఒక ప్రత్యేకమైన వేదిక. మహిళలకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఇదో చక్కని అవకాశం అందిస్తుంది. ఈ షో చూసేవారిలోనూ స్ఫూర్తి నింపుతుంది. ఈ వేడుకలో భాగమవడం నేను గౌరవంగా భావిస్తున్నాను. పోటీదారుల మధ్య జరిగే పోటీని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అన్నారు. పదిమంది మహిళామణుల మధ్య సాగే ఆసక్తికర సమరం ఏప్రిల్ 09 నుంచి, ప్ర తి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో వస్తుంది.

టీడీపీ హయాంలోనే మహిళా సాధికారత

వైకోడూరులో 'ఇదేం ఖర్మ' రాష్ట్రానికి అపూర్వస్వాగతం- భరోసా కల్పిస్తూ ముందుకు సాగిన 'భూపేష్'

విశాలాంధ్ర- యర్రగుంట్ల : నిత్యం ప్రజల మధ్య తిరిగే జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి బుధవారం మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డితో కలిసి నిర్వహించారు. భూపేష్ పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో కలియతిరుగుతూ ప్రతి ఒక్కరినీ పేరుపేరున పలుకరించడం కనిపించింది. పర్యటనలో నేతలకు తేనేటి విందు, శీతలపానీయాలు ఇచ్చేందుకు పలువురు టీడీపీ శ్రేణులు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు, పూలవర్షం కురిపిస్తూ నేతలకు అపూర్వ స్వాగతం లభించింది. నేతలను దుశ్శాలు వలు, గజమాలలతో ఘనంగా సత్కరించారు. యువకులు భూపేష్‌ను కలిసేందుకు ఉత్సాహం చూపారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు సాగారు. వివిధ వర్గాల ప్రజలు భూపేష్‌కు ఎదురొచ్చి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అందరికీ తానున్నానంటూ భరోసా కల్పిస్తూ భూపేష్ ముందుకు కదిలారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ నిత్యావసర వస్తువుల ధరల వ్యత్యాసాన్ని గుర్తుచేస్తూ వారిలో ఆలోచనలు రేకెత్తించే ప్రయత్నం చేశారు. అంతకుముందు భూపేష్ ఇక్కడి చెన్నకేశవస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీతోనే మహిళా సాధికారత: ఆస్తిలో సమానహక్కు కల్పించి సమాజంలో మహిళల ఆత్మగౌరవాన్ని పెంచిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అయితే వారి కాళ్ల మీద వారే నిలబడేలా స్వయం ఉపాధి కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడు అని భూపేష్ వివరించారు. కోడూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. తేదేపాతోనే మహిళా సాధికారత సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. తెదేపా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.8500 కోట్ల డ్వాక్రా రుణాలు మాఫీ అయినట్లు గుర్తుచేశారు. పసుపుకుంకుమం పేరిట మహిళలకు రూ.10వేల కోట్ల మేర పంపిణీ చేయడం జరిగిందన్నారు. 45ఏళ్లకే మహిళలకు పింఛన్ అందిస్తామని జగన్ మోసం చేశాడని గుర్తుకు తెచ్చారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి విషం కంటే ప్రమాదకరమైన మందు అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు చట్టమే లేకుండా దిశ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసి మహిళలను మోసం చేస్తున్నారంటూ దుయ్యపట్టారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల బాధ్యులు మేకల మోహన్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొండయ్య యాదవ్, లీగల్ సెల్ కార్యదర్శి సూర్య పెద్దరాజుతో పాటు గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఓబులేసు, బండి శివశంకర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక: గత ఎన్నికల సమయంలో వైసీపీ పక్షాన పనిచేసిన గ్రామానికి చెందిన పలు కుటుంబాలు భూపేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా భూపేష్ హామీ ఇచ్చారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర- కడప రూరల్ : సిపిఐ, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావు జయంతి సందర్భంగా నూతన కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉన్న బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనే యులు, వీరశేఖర్, కేసీ బాదుల్లా, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండెల ఓబయ్య, కానగల మునెయ్య పుష్పరాజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, పార్టీ కార్యకర్తలు లింగన్న. వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ, డిహెచ్పిఎస్ నాయకులు మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు ఈ దేశ ప్రధానిగా పనిచేసే ఎంతో సేవలు అందించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్‌జీవన్ రావు ఆశయాలు నెరవేరాలంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని అంతమొందించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ మరియు కడపలో అచ్చెన్న, హత్యలు కూడా వివక్షతో కూడినవే అన్నారు, కేంద్రంలోని మనువాద రాష్ట్రంలోని బిజెపి అనుకూల ప్రభుత్వాలను గద్దెదిచ్చేంత వరకు దళితులు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు.

ట్రిబుల్‌ఐటీ వాచ్‌మేన్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- వేంపల్లె: వైఎస్సార్ జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ ఐఐఐటిలో 14 సంవత్సరాలకు పైబడి పనిచేస్తున్న వాచ్ మేన్‌లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారికి కనీస వేతనాలు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి బాదుల్లా డిమాండ్ చేశారు. ఆర్కేవ్యాలీ ఐఐఐటీ గేటు వద్ద బుధవారం సెక్యూరిటీ గార్డ్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాదుల్లా మాట్లాడుతూ 2017 నుంచి వేతనాలు ఇప్పటివరకు ఇస్తున్నారని ఇటీవల కాలంలో 11వ పిఆర్సి ప్రకారం బోధన బోధనేతర సిబ్బందికి ఆందోళనలతో పెరిగిన వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ వాచ్ మేన్స్‌కు ఎందుకు పెంచలేదని ఆయన ప్రశ్నించారు. 14 సంవత్సరాల పైబడి పని చేస్తున్నప్పటికీ కొంతమంది అధికారులు వాచ్ మేన్స్ ను భయభ్రాంతులకు గురి చేసేందుకు సెలవులు తీసుకున్న వాచ్ మేన్స్‌ను విధులకు రావద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పేరుకు వాచ్ మేన్స్ విధులు మాత్రం అన్ని రకాల పనులు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాచ్‌మేన్‌లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు పెంచాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర- సిద్ధవటం : ఒంటిమిట్టకు కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఉప్పరపల్లి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామయ్య కళ్యాణాన్ని తిలకించేందుకు రాష్ట్రం నాలువైపుల నుంచి భక్తులు విచ్చేశారన్నారు. రాజంపేట జనసేన అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ సహకారంతో జనసేన రాష్ట్ర చేనేత వికాస ఆధ్వర్యంలో మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారిలోని ఉప్పరపల్లె వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కోదండ రామ భక్తులందరికీ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం తమకు దేవుడిచ్చిన వరమని, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన రాజంపేట జనసేన ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణకు ఒంటిమిట్ట కోదండ రాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నేతలు భాస్కర్ పంతులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధే జగనన్న ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదివారం లక్కిరెడ్డిపల్లె లో లక్కిరెడ్డిపల్లె మండలంలోని స్వయం సహాయక సంఘాలతో ఏర్పాటు చేసిన వై ఎస్ ఆర్ ఆసరా మూడవ విడత సదస్సులలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అలుపెరగని పాదయాత్రలో అక్క చెల్లెమ్మలుకు జగనన్న ఇచ్చిన హామీ నేడు మూడు విడతలకు కార్యరూపం దాల్చిందన్నారు. గత ప్రభుత్వాలు మహిళా సంఘాలను భారీ సమావేశాలకు తరలించుకున్నారే తప్ప వారికి లబ్ది చేకూర్చింది లేదన్నారు. సమాజ పరిస్థితులకను గుణంగా మహిళల్లో మార్పు చెందాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రతిమహిళా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కుట్టుమిషన్ , తదితర రంగాలలో శిక్షణ పొందాలని ఆయన సూచించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జగనన్నకే చెల్లు అంటూ సమావేశంలో పాల్గొన్న అక్క చెల్లెమ్మలు హర్షం వ్యక్తం చేసి జగనన్న చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె మండలంలోని 436 సంఘాలకు మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా క్రింద మాఫీ కానున్న రూ3.8 కోట్ల విలువ చేసే మెగా చెక్ ను లబ్దిదారులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి , వైస్ ఎంపీపీ సుబ్బరాయుడు, ఎంపీటీసీలు లక్ష్మీనారాయణ శంకర్ నాయుడు జగన్మోహన్ రెడ్డి సర్పంచులు సిద్ధక నాగిరెడ్డి రమణ జనార్ధన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బరాజు రవి రమణ జనార్దన్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత వీణా విజయరామరాజు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యా య, విద్యారంగ సంక్షే మం కోసం జీవితాన్ని ధారపోసిన మహానుభా వుడు వీణా విజయ రామరాజు అని మాజీ శాసనమండలి సభ్యు లు కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీణా విజయరామరాజు వర్ధంతి, బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించిన తదనం తరం కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ సంఘ నాయకుడిగా, ఎమ్మెల్సీగా నిరంత రం విద్యారంగం అభివృద్ధి కోసం వీణా విజయరామరాజు కృషి చేశాడన్నారు. విద్యా రంగ అభివృద్ధి చెందా లంటే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించినపుడే సాధ్యమన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపియస్ ను రద్దు చేయకుండా, కమిటీలతో కాలయాపన చేయడం తగదన్నారు. దేశంలో ఏరాష్ట్రం అమలు చేయనట్టి నూతన జాతీయ విద్యావిధానా న్ని అమలు చేస్తూ, విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. విలీన ప్రక్రియ కారణంగా వేలాది టీచర్ పోస్టులు రద్దు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి నాగసుబ్బా రెడ్డి, సీనియర్లు సూరే క్రిష్టయ్య, పి.వి.ప్రభాకర్ రాజు, జయ రామయ్య, సురేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, ఇలియాస్ భాష, శివారెడ్డి, రవీంద్రనాథరెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సోషల్ మీడియా కన్వీనర్‌గా వెంకటరాములు

విశాలాంధ్ర-తొండూరు: సిపిఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనరుగా వెంకట రాములు నియమితులయ్యారు. ఆ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పార్టీ కార్యాలయం హెూచ్ మిన్ భవన్ లో మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఓబులేసు ముఖ్య అతిథిగా జరిగిన జిల్లా సమితి సమావేశంలో సిపిఐ పులివెం దుల ఏరియా కార్యదర్శి గా పని చేస్తున్న కామ్రేడ్ వెంకట రాములు ను సిపిఐ సోషల్ మీడియా కడప జిల్లా కన్వీనర్‌గా ఎంపిక చేశారు. ఆ మేరకు కామ్రేడ్ గాలిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు వెంకట్ రామ్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను భావజాలాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తద్వారా ప్రజలను చైతన్య పరచడానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ప్రజలకు సేవ చేశాం ఓటు అడుగుతాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గడిచిన 4సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు మేలు చేశాము ప్రజలను కలిసి మాకు ఓటు వేయాలని అడిగేందుకు ఈనెల 7వ తేది నుండి జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 4వ వార్డులోని సచివాలయంలో జగనన్నే మా భవిశ్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. గడిచిన 4సంవత్సరాల పాలనలో పేద ప్రజల భవిశ్యత్తుకు బంగారుబాట వేసిన జగన్‌పాలన గురించి వివరించి రానున్న ఎన్నికలలో తమ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిచడం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకొని తమ పరిపాలనలో మేలు జరిగి ఉంటే తమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరుతామన్నారు. కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిశ్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 82960 82960 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు నాగేంద్రారెడ్డి, జింకా విజయలక్ష్మి, కెకె ప్రసాద్‌రెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ పల్లె నిద్రలో పాల్గొన్న దళిత నాయకులు

విశాలాంధ్ర-కొండాపురం: డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి సంధర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు ఆదేశాల మేరకు కొండాపురంలో ఆత్మగౌరవ పల్లె నిద్ర కార్యక్రమం ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు హాజరయ్యారు. ఈ సంధర్భంగా కడప జిల్లా సుగుమంచిపల్లె గ్రామం వద్ద ఆయనకు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి బిడ్డల భవిశ్యత్తు విద్య, ఉద్యోగం, ఉపాధి తెలియజేస్తూ చైతన్య పరిచారు. అలాగే భారీ ర్యాలీతో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా లావనూరు ఎస్సీ కాలనీకి వెల్లడం జరిగింది. మాదిగల సమస్యలు తెలుసుకోవడంతో పాటు పరిష్కారానికి కూడ మార్గం అని ఈ సంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగసుబ్బరాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్, కడప జిల్లా అధ్యక్షులు బాబు, రాయలసీమ అధ్యక్షులు శేఖర్, నెల్లూరు జిల్లా అధ్యక్షులు ప్రసాద్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేష్‌కుమార్, కొండాపురం మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, నాగన్న, కరుణాకర్, పెద్దన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-సిద్దవటం : 11వ పోలీస్ బెటాలియన్ భాకరాపేట నందు బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కమాండెంట్ శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లలర్పించారు. కమాండెంట్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆయన అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రావ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్‌లు కె. వెంకట రెడ్డి, పి.యెన్.డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు బాబూ జగజ్జీవన్ రామ్ : ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయ కమని, సమాజ హితం కోసం మహనీయుడు చేసిన సేవలు మహెూన్నతమైనవని జిల్లా ఎస్పీ అన్బురాజన్ కొనియాడారు. బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు దేశానికి చేసిన సేవలను జిల్లా ఎస్.పి స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్పీ రమణయ్య, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు టీడీపీ ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మహావీర్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్ అమీర్‌బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఆదర్శ నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్. భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో కార్మిక చట్టాలను రూపొందించడంలో ఆయన పాత్ర కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ పార్లమెంట్ యస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపాటి మల్లేష్, తెలుగు యువతా నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మలపాటి సుబ్బారాయుడు, పార్లమెంటు బీసీ కార్యదర్శి బుర్రి రెడ్డయ్య యాదవ్, తెలుగు మహిళ నగర ఉపాధ్యక్షురాలు పెయ్యల ప్రణవతి, వార్డు ఇన్చార్జీలు గాజుల పల్లె రాఘవ కొండ్రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బండి జయ శేఖర్ మరియు నాదెండ్ల దస్తగిరి, రాయల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఇసి గంగిరెడ్డి పేరిట మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం ముద్దనూరు వెళ్లే మార్గంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో బుధవారం దివంగతనేత, డాక్టరు ఇసి గంగిరెడ్డి పేరిట మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కడప ఎంపీ వైఎస్ అవినాస్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల సౌజన్యంతో 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ తన తల్లి పార్నపల్లె బాలమ్మ జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ చలివేంద్రాన్ని వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు ప్రారంభించారు. గత ఏడాది కూడా ఇదే ప్రాంతంలో సుమారు వేసవి ముగిసే వరకు కిశోర్ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, హాలు గంగాధర్‌రెడ్డి, నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్, కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, కోడి రమణ, విజయ్‌కుమార్‌నాయుడు, ఖాదర్‌బాషా, రాజశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌళి వైసీపీ నాయ కులు పద్మనాభ రెడ్డి, ఐటీఐ సాయి, ఉలిమెళ్ళ శ్రీను, రవి, కడియాల లక్ష్మి నారా యణ, బ్యాటరీ ప్రసాద్, ఫైర్ రామ కృష్ణ, యార్వ వెంకట సుబ్బయ్య, సోపాల వీర, జెసిఎస్ కన్వీనర్ చంద్రమౌళి, రాజేష్ నాయుడు, సంపత్, రాజా, ఆకుల సుభాష్, ప్రశాంత్, నాగరాజు, వైఎస్సార్ టీచర్స్ యూనియన్ నాయకులు వెంక ట నాథ రెడ్డి, పద్మనాభ రెడ్డి ,వైఎస్సార్సీపీ యూత్ రామమోహన్, నవీన్, కిరణ్, లక్ష్మి నారాయణ, ప్రశాంత్, విష్ణు, విశ్వ, రమేష్, శంకర్, హర్ష పాల్గొన్నారు.

ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన వినోద్‌కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్సీ యస్సి సెల్ కడప జిల్లా అధ్యక్షులుగా తన నియామ కానికి సహకరించిన కడప ఎంపి వై యస్ అవినాష్ రెడ్డిని మేయర్ సురేష్ బాబు సహకారంతో కలిసి కృతజ్ఞతలు తెలియజేసి బొకే శాలువాతో సత్కరించారు. తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా బాధ్యత గా నిర్వహిస్తానని యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్సి సెల్ నగర అధ్యక్షులు చైతన్య, కార్పొరేటర్ లు చెన్నయ్య, మేసా ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం : టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే అది కేవలం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు రూరల్ మండలంలోని గోపవరం పంచాయతీలోని ద్వారాకా నగర్ కాలనీలో 41వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యావ సరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్దపు వాగ్ధానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పూర్తిగా విస్మరించారని అన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ద్వారకానాథ్ రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన జగన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర రాష్ట్రాన్ని వైఎస్ జగన్ అంధరాకంలోకి నెట్టాడని టిడిపి కడప పొలిటి బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని గాయత్రి టవర్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఎక్కడ పారిపోతారోనని సిఎం జగన్మోహన్ రెడ్డి వర్క్ షాపు పెట్టుకున్నారన్నారు. నాలుగేళ్లుగా సీఎం జగన్ పరిపాలన చూసి రాష్ట్ర ప్రజలంతా జగన్ననే మన రాష్ట్రానికి అంధకారం తెచ్చాడని మాట్లాడుకుంటున్నారన్నారు. సీఎం జగన్ నాలుగేళ్లలో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కూడా ఒకటవ తేది జీతాలు ఇచ్చే పరిస్థితి నుంచి బయటకు రాలేక ఉన్నారన్నారు. నిన్న 6వేల 500 కోట్ల రూపాయలతో ఆసరా అనే కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారభించి గొప్పలు చెప్పుకుంటు న్నారన్నారు. నేడు కూడా పూర్తి స్థాయిలో ఆసరా పథకం అందని పరిస్థితి అన్నారు. ఏప్రిల్ 1 తేది శుభమా అని కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైతే సిఎం జగన్ మాత్రం అప్పులతో మొదలు పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి తీసుకొని పోవడమే సిఎం జగన్ ఇచ్చే భవిష్యత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిలాని భాష పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు టిడిపి చేసింది శూన్యం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : అణగారిన, దళిత, బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు తెలుగు దేశం పార్టీ చేసింది శూన్యం అని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ విమర్శించారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రజా సమస్యలపై కాకుండా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తిట్టడానికే పాదయాత్ర చేస్తున్నట్లు ఉందన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తూ స్టంట్ షో నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వారి సామాజిక వర్గానికి సంబంధించిన వారికి తప్ప మరెవరికి మెల్ చేయలేదన్నారు. ఎవరితో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము ధైర్యం వారికి ఉందా అని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అనైతిక మద్దతుతోనే శ్రేణి ఓట్లతో గట్టెక్కారన్నారు. దీన్నే గొప్పగా చెప్పుకోవడం టిడిపికే చెల్లింది అన్నారు. ఇకనైనా లోకేష్ కారుకూతలు మానుకోవాలని హితవు పలికారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సమ సమాజ స్థాపన అన్నది బాబు జగజీవన్ రామ్ ఆశయమని, రాహుల్ గాంధీ ఆశయం కూడా సమ సమాజ స్థాపన అని, భారత్ జోడో యాత్రలో దీని కోసమే రాహుల్ కృషి చేశాడని కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం 116వ జయంతిని నిర్వహించారు. ముందుగా మహావీర్ సర్కిల్లోని బాబు జగ్జీవన్ విగ్రహానికి దండాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం విజయభాస్కర్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, లేబర్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, గంగాధర్, కనతల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు రెడ్డి, నగర బీసీ అధ్యక్షుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

యర్రగుంట్లలో ఇష్టారాజ్యంగా వెంచర్లు

నిబంధనలు గాలికి - పట్టించుకోని అధికారులు- ధ్వంసం అవుతున్న రోడ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో అనధికార లేఅవుట్లు వెంచర్లుగా రూపాంతరం చెంది రూ.కోట్లలో వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నప్పటికీ సంబందిత యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న విమర్శ బలంగా నెలకొంది. పట్టణంలోని పలు చోట్ల ఖాళీ స్థలాలను శుభ్రం చేస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో భారీ వాహనాల ద్వారా మట్టిని తరలిస్తూ ఆయా ప్రాంతాల్లోని సిమెంటు రోడ్లను ధ్వంసం చేస్తున్న తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాహనాలను అడ్డుకుంటున్న వైనాలను కూడా మనం చూస్తున్నాము. అయినప్పటికీ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు వెంచర్లకు వీలుగా చదును అవుతున్న ఖాళీ స్థలాల వైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శ ఉంది. భారీ వాహనాలు తిరిగే సమయంలో అభ్యంతరం చెబుతున్న స్థానికులపై సదరు యజమానులు వ్యంగ్యంగా మాట్లాడుతున్న తీరు అధికారులను సైతం నివ్వెరపోయేలా చేస్తోంది. వాహనాలు గాలిలో వస్తాయా అంటూ మాట్లాడుతున్న తీరు స్థానికులలో ఆగ్రహం కలిగిస్తోంది. వీధులలో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్లపై భారీ వాహనాలకు ప్రవేశం ఉండదు. ఈ విషయం కూడా సదరు వ్యక్తులకు తెలియకపోవడం వారి అజ్ఞానానికి నిదర్శనంగా అక్కడి ప్రజలు అభివర్ణిస్తున్నారు. పురపాలిక అనుమతులు లేకుండానే ఖాళీ స్థలాలను చదును చేసి ప్లాట్ల రూపకల్పనకు వీలుగా రంగం సిద్ధమవుతున్న స్థలాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి వారు కమలా పురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వాటి క్రయ విక్రయాలు జరుపు కుంటున్నారన్న ఆరో పణలు కూడా వినిపిస్తు న్నా యి. సహజంగా నిబంధ నల మేరకు వెంచర్ల ఏర్పా టుకు ఖచ్చితంగా పట్టణ ప్రణాళికా విభాగం అనుమ తులు తప్పని సరిగా పొందాలి. ఎకరా భూమిలో 15సెంట్ల మేర పురపాలికకు రిజిస్ట్రే షన్ చేయిం చడంతో పాటు 40 అడుగుల మేర రస్తాను విడగొట్టాల్సి ఉంటుంది. కానీ ఎక్కడ కనీసం ఈ నిబంధన అమలు కావడం లేదు. అయినప్పటికీ ప్లాట్ల వ్యాపారాలు నిరా టంకం గా కొన సాగుతూనే ఉన్నాయి. కడప రోడ్డులోని క్రాంతి నగర్‌లో మంగళవారం జరిగిన వాహనాల అడ్డగింత ఘటన వెనుక కూడా సదరు వాహనాలు భూమి చదునుకు అవసర మైన మట్టిని తరలిస్తున్న సంగతి కొందరు కింది స్థాయి అధికారులకు తెలియంది కాదు.

పట్టణ ప్రణాళికా విభాగం ఏడీ: పురపాలిక పరిధిలో అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు కావడంతో పాటు గృహ నిర్మాణాలు కూడా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయన్న వాదన బలంగా వినిపిస్తోంది. గృహ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు కోరితే నిబంధనల మేరకు కొంత మొత్తం ఖర్చయ్యే అవకాశం ఉండడంతో చాలా మంది అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో పురపాలిక ఆదాయానికి పెద్దఎత్తున గండి పడుతోందని పలువురు గుర్తుచేస్తున్నారు.

ఘనంగా బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర- పులివెందుల: పట్టణంలోని పలు ప్రాంతాల లో బుధవారం భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశానికి జగజ్జీవన్‌రామ్ అందించిన సేవలను వక్తలు కొనియాడారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో: పులివెందుదల పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం భారత మాజీ ఉప ప్రధాని బాబూజగజ్జీవన్‌రామ్ 116వ జంయతి వేడుకలను వైసీపీ నాయకులు కృష్ణమూర్తి, సూరిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగజ్జీవన్‌రామ్ మన దేశానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల డైరక్టర్ హాల్ గంగాధరరెడ్డి, నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు ఓ రసూలు, కౌన్సిలర్లు డేనియల్, కోడి రమణ,దేరంగుల చంద్రమౌళి, సంపత్, వీర, అంజి, ఖగేశ్వర్, నాగరాజు, హరి, శీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో బుధవారం అసోసియేషన్ డీన్ డాక్టర్ బేగ్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగజ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జగజ్జీవన్‌రామ్ జీవిత చరిత్రను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, రాజశేఖర్, పావన దీప్తి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సలెంటు పాఠశాలలో: స్థానిక నాగార్జున ఎక్సలెంట్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల కరెస్పాండెంట్ గీత, పాఠశాల ఇన్ ఛార్జ్ అల్లాబాషా, ప్రధానోపా ధ్యాయురాలు భార్గవి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుల రాజుల ఆధ్వర్యంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రామ్ మోహన్ రెడ్డి, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రాజా, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, బద్రి, రాఘవయ్య, రామయ్య, వెంటకేసు, శివయ్య, నాగార్జున, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరులో: భారత దేశ ఉప ప్రధాని దళిత ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలు మైదుకూరు నిరాశ్రయుల నిలయం నందు ఎం ఆర్ పి ఎస్ జిల్లా కన్వీనర్ మాణికింది వెంకటేష్ మాదిగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కె. సంజీవ్ మాదిగ, జయచంద్ర మాదిగ,చెన్నయ్య మాదిగ, మహిళా అధ్యక్షురాలు విజయరాణి మాదిగ, ఎమ్ ఆర్ పి ఎస్ కో, కన్వీనర్ ఓరుగంటి కైలాసు మాదిగ , ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులువై. బాలాజీ మాదిగ, వెంకటన్న మాదిగ, కైపు భాస్కర్ మాదిగ,ఓబన్న మాదిగ వెంకటసుబ్బయ్య మాదిగ, శ్రీను మాదిగ, వెంకటేష్ మాదిగ, చిన్నబ్బి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో: సిపిఐ మండల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తిరుపతి రెడ్డి నగర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్,, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు, సుబ్బారెడ్డి, కేశవ, ప్రసాద్, నాయకులు, వెంకటేశ్వర్లు, రమేశ్, శ్రీనివాసులు, నారాయణ, జాకోబ్, రంగాచారి, జ్యోతి, బాలమ్మ, ఆదెమ్మ, ఇమాంబి, పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో జగజ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె టీడీపీ కార్యాలయంలో బుధవారం భారత ఉప ప్రధాని బాబూ జగ జ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో మండల కన్వీనరు రామముని రెడ్డి , టీడీపీ నాయకులు ఆర్‌వి రమేష్, పాపిరెడ్డి, తెలంగానవలి, వెంకటయ్య, ఈశ్వరయ్య, దక్కా రమేష్, యుగంధర్, వెల్డింగ్‌బాషా, అనిల్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

స్వయంకృషితో ఎదిగిన జగజ్జీవన్ రాం : ఎమ్మెల్యే కొరముట్ల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర్యం సమరయోధులు కేంద్రమాజీ మంత్రి జగజ్జీవన్ రాం స్వయం కృషితో ఎదిగిన విప్లవశక్తి అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం జగజ్జీవన్ రాం 115వ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుంచి కులవివక్షతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడారన్నారు. నిర్మాణాత్మక తిరుగుబాటు స్వభావం దార్శనికత కలిగిన మహనీయుడు అన్నారు.క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎంపిటిసి కోడూరు సుబ్రమణ్యం, శెట్టిగుంట ఎంపిటిసి షేక్ షఫీ, శివాలయం కమిటీ సభ్యులు డివి రమణ, కొర్లకుంట శంకర, వైసిపి నాయకులు మారే వెంకటయ్య, కంచర్ల రమణారెడ్డి, దామర్ల సిద్దయ్య, ఇసుకపాటి లక్ష్మినారాయణమ్మ,శారద తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వం:షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: విద్యా వ్యవస్థను ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆరోపించారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా విద్యా వ్యవస్థను నడపడానికి వార్షిక ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నారు. మనకు ప్రతి ఏడాది వార్షిక ప్రణాళిక ప్రకారం జూన్ 13 నుండి ఏప్రిల్ 23వ తేదీ వరకు విద్యాసంస్థలు నిర్వహిస్తారని తెలిపారు. ఏప్రిల్ నెలలో వేసవి తాపం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిల్లలు అనారోగ్యానికి గురి కాకుండా తల్లిదండ్రుల సంరక్షణలో ఉంటారని అన్నారు. అయితే ప్రభుత్వానికి ముందు చూపు లేకుండా వార్షిక ప్రణాళికను సక్రమంగా అమలు చేయకుండా పిల్లలను వాళ్ళ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులను కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని అన్నారు. దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేంద్ర యాదవ్ నాదెల వెంకట శివ ప్రసాద్ పటాన్ ఖాదర్ ఖాన్ మస్తాన్ యాదగిరి దర్శనం నాయుడు రాటకొండ మధుబాబు గుత్తికొండ త్యాగరాజు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ఎంఇఓ కార్యాలయం ఆవరణలో బాబు జగజీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగజీవన్ రావు ఈ దేశ ప్రధానిగా పనిచేసే ఎంతో సేవలు అందించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగత్ జీవన్ రావు ఆశయాలు నెరవేరాలంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని అంతమొందించాల్సిన అవసరం ఉంది అన్నారు. దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో దళితులు మైనార్టీల పైన దాడులు పెరిగిపోయాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అనేక రాష్ట్రాల్లో దళితులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నారని కేంద్రంలో రాష్ట్రంలో దళితుల పైన దాడులు జరుగుతున్న ప్రభుత్వాలకు పట్టి పట్టనట్లు పరిపాలన సాగించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:డా.బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా అన్నమయ్య జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చెయాలన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదర్శనేతని, మంచి నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్మరనీయుడయ్యాడని, ప్రజాస్వామ్య భారతదేశంలో ఆయన మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలు అందించటమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారన్నారు. అలాంటి మహనీయుని ఆదర్శాలను పాటిస్తూ సమసమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బహుదానదిలో ఘనంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

విశాలాంధ్ర -సుండుపల్లె : అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా బహుధానదిలో ఆరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించడంతో పాటు ఉత్సవ విగ్రహాలను రెండు గ్రామాలలో ఊరేగింపును బుధవారం నిర్వహించారు. అయ్యప్ప గురు స్వాములు నాగరాజు, ధనుంజయ రెడ్డి, శివయ్య, చంద్రమౌళీశ్వర దేవస్థానం చైర్మన్ శంకర్‌లు. ప్రతి ఏడాది ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప స్వామి నక్షత్రంలో జన్మించిన అయ్యప్పస్వామి పుట్టినరోజు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శబరిమలలోని అయ్యప్ప స్వామిని ఏనుగుపై కొండ నుండి పంపానదికి తీసుకొచ్చి ఆరాట్టు ఉత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగానే తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో దాతల సహాయంతో వినాయకుడు, అయ్యప్ప స్వామి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ఈ ఏడాది నూతనంగా తీసుకురావడంతో నూతన విగ్రహాలకు ఆరట్టు ఉత్సవం బుధవారం ఉదయం శివాలయంలో విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమం పూజలు నిర్వహించి అనంతరం లగిసెట్టిపల్లి, తిమ్మసముద్రం, సుండుపల్లి మండల కేంద్రంలో విగ్రహాలను మేళ తాళాలు బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బహుదానదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో స్వామివారికి అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించి స్నానం ఆచరించి ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉత్సవాలు తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో చెన్నం శెట్టిపల్లికు చెందిన నగేష్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.

అంటరానితనంపై పోరాడిన విప్లవ యోధుడు జగజ్జీవన్ రాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: స్వాతంత్ర్యం సమరయోధులు విప్లవ యోధుడు మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రాం అంటరానితనం పై వ్యూహాత్మకంగా కత్తికట్టి సాధించారని సామాజిక సేవా సంఘం కార్యకర్త మందపాటి శంకరయ్య కొనియాడారు. బుదవారం జగజ్జీవన్ రాం 115 వ జయంతి సంద ర్భంగా గ్రంథాలయంలో శంకరయ్య అద్వర్యంలో జగజ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ బీహార్ లోని షాబాద్ జిల్లా చాంద్వా గ్రామంలో 5 ఏప్రిల్ 1908లో జన్మించారన్నారు. ఆ రోజుల్లో ఆత్మ విశ్వాసం అనే ఆయుధంతో పోరాడి విజయం సాధించారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్లు అమలులోకి తేవడానికి జగజ్జీవన్ రాం ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీనివాసులు, నాగిపోగు పెంచలయ్య, తాడి శిద్దయ్య, చెన్నూరు సుదర్శన్, కూని సురేష్, పారిశుద్ధ్య కార్మికుడు చిన్న, పెయ్యిల సుబ్రమణ్యం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

అణాగారిన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్

విశాలాంధ్ర-పీలేరు: భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణము నందు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ సహదేవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడప గిరిధర్ రెడ్డి, పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చక్రి, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ డెమోక్రసీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనే సంస్థలను స్థాపించి ప్రజలకే కాకుండా భారతదేశానికి అనేక సేవలందించారన్నారు నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పీలేరు బిసి నాయకులు ఆనంద్, మైనారిటీ నాయకులు సాకీర్ హుస్సేన్, ఎస్టి నాయకులు కాలనీ చిన్న, నాగార్జున, మౌలా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రయ్య ,వెంకటరమణ , హుస్సేనయ్య, నాగరాజ, చరణ్, రెడ్డి కుమార్, ద్వారక, వెంకటేష్, రమణ (నడిపన్న), రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మరింత చేరువగా ప్రభుత్వ వైద్యం:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానం మన దేశ చరిత్రలోనే వైద్య ఆరోగ్య రంగంలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాడు నేడు క్రింద రూ 37.09 లక్షల నిధులుతో నిర్మించిన మీటింగ్ హాల్ భవనం మరియు పూర్తయిన ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులుతో కలసి ప్రారభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సేవలను నలుమూలల విస్తరించే ఉద్దేశ్యం, అలాగే స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను నేరుగా అందించే ఉద్దేశ్యంతో జగన్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను తీసుకు వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నదే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, ఆర్అండ్‌బి డిఈ సురేష్ నాయక్,వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, నాగభూషన్ రెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,సత్యయాదవ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తున్నారని హక్కుల పరిరక్షణ కోసం కార్మిక వర్గం పోరాడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ కోరారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర వైఎస్సార్ ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలు రాస్తున్నాయని, పెట్టుబడి దారులకు ఊడిగం చేసే విధానాలు అమలు చేస్తున్నాయని. బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల కు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం చేస్తుందని ప్రజల సంపద అంబానీ, ఆదాని లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. అసంఘటిత రంగంలో ఉన్న ముఠా కార్మికులు ,బిల్డింగ్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు ఆటో కార్మికులు ఎటువంటి చట్టాలు అమలు కాక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని కార్మికుల ఐక్యంగా పోరాడితే ఈ ప్రభుత్వాల నుండి సాధించుకోవచ్చని అందుకు అందరూ ఐక్యంగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆప్కాస్ ను రద్దు చేయాలని కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.పారిశుద్య కార్మికులందరికీ ఒకో చోట ఇంటి స్థలాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మదనపల్లి పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూని యన్ కార్యదర్శి నాగరాజు, పృథ్వీ రాజ్, వాసు,మధు, రత్నమ్మ, భాగ్యమ్మ,గోపాల్, లోకేష్,ఓబులేసు,శంకర్, నర్సింహులు పాల్గొన్నారు.

పాలు పోసే పాడి రైతులే యజమానులు:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : పాలు పోసే రైతుల్ని యజమాలను చేయాలన్నదే జగనన్న సంకల్పం అని అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు ఆయన బుధవారం మండల కేంద్రంలోని జగనన్న పాల వెల్లువ డైరీ ఫామ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. జగనన్న పాలవెల్లువ వలన మహిళ పాడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. గ్రామాల్లో పాడి రైతులకు మేలు చేసే సహకార సంస్థ తిరిగి బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ దోహదపడుతుందన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా మహిళ పాడి రైతులకు రూ. 30 వేలు పర్కింగ్ క్యాపిటల్ అందిస్తామన్నారు. జగనన్న పాలవెల్లువలతో మహిళలు ఆర్థిక పురోభివృద్ధి దిశగా ఇప్పటికే కొన్ని జిల్లాలో చేపట్టిన కార్యక్రమం ముందుకు వెళుతుందన్నారు.

దళారులకు చెక్ :

ఎంతో కష్టపడి ఉత్పత్తి చేసిన పాలను దళారీలు నుంచి కాపాడేందుకు జగనన్న పాల డబ్బులు నేరుగా పాలు పోసే రైతుల ఖాతాలోకి పది రోజులకోసారి జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏడాదిలో కనీసం 180 రోజుల పాటు పాలు పోసిన పాడి రైతులకు ప్రోత్సాహకంగా లీటర్ పాలకు అర్థ రూపాయి చొప్పున లాయల్టీ ఇన్సెంటివ్ చెల్లిస్తుండటంతో పాల వెల్లువపై ఉత్సాహంగా రైతులు వాడిని అందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అమూల్‌సంస్థకు వచ్చిన లాభాలను తనకు పాలను ఉత్పత్తి చేసే పాడి రైతులకే ఆ లాభాలను పంచి పెడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాసన వెంకటరమణ సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి సుకుమార్ రెడ్డి చెన్నారెడ్డి హరి ఉమామహేశ్వర్ రెడ్డి యోగాంజనేయులు రెడ్డి రాష్ట్ర బీసీ సంఘం డైరెక్టర్ తిరుపతి ఆంజనేయులు వ్యవసాయ రైతు సలహా మండల అధ్యక్షుడు పెద్ద రెడ్డి అమూల్ డైరీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్:జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట: ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న.. పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఆఫీసియల్ క్లబ్ లో డిసిఎంఎస్ దండు గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ పెంచలయ్య ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగజీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడదారీ గ్రంథాలతోపాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశారన్నారు. కులరహిత, వర్గరహిత భావజాలం కలిగిన జగ్జీవన రామ్‌పై ఇవి ఎంతగానో ప్రభావం చూపాయి అన్నారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్లు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని ఆయన విద్యార్థి దశలోనే భావించేవారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసు కొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు చొప్ప ఎల్లారెడ్డి, దాసరి పెంచలయ్య, కేఎంఎల్ నరసింహ, కౌన్సిలర్ నవీన్ కుమార్, అబ్దుల్ మునాఫ్, నగిరిపాటి బాబు, నరేంద్ర బాబు, సుబ్బారాయుడు, మణి, పార్టీ నాయకులు బొల్లినేని రామ మోహన్ నాయుడు, పాపినేని విశ్వనాథ రెడ్డి, గోవిందు బాలకృష్ణ, టైగర్ హుసేన్, లక్ష్మి నారాయణ, సర్పంచ్ మౌలా, గీతాల నరసింహ రెడ్డి, మధు యాదవ్, మధు రాజు పాల్గొన్నారు.

మామిడి తోటలపై ఏనుగుల దాడులు: భారీగా నష్టపోయిన రైతులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలోని మామిడి తోటల పైన, అరటి తోటల పైన ఏనుగులు దాడి చేసి రైతులకు భారీ నష్టాన్ని తెచ్చి పెడుతున్నాయి. కష్టజీవులపై ఏనుగులు కక్ష కట్టాయి. మంగళవారం అర్ధరాత్రి సమయంలో విపిఆర్ ఖండ్రిక గ్రామపంచాయతీ పరిధిలోని బాలిపల్లి రేంజ్ ఫారెస్ట్ పరిధిలో లక్ష్మీగార్డెన్ ఎస్టీ కాలనీ పై భాగంలోని రైతులు మల్లెల పెంచలయ్య, చీకటి చంద్రశేఖర్, ఎస్టీ కాలనీకి చెందిన వెంకట సుబ్బయ్య లకు చెందిన మామిడి తోటల పైన, మోటార్ పైపుల పైన ఏనుగులు దాడులు చేసి విరిచేశాయని రైతులు తెలిపారు. మామిడి కొమ్మలను విరిచి చల్లాచెదురు చేసి మోటార్ పైపులను ధ్వంసం చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడి తోటల వద్ద కాపు కాయడానికి రైతులు భయపడుతున్నారు. కంటికి రెప్పలా కాపాడుకున్న మామిడి చెట్లను కండ్లెదుటే ఏనుగులు ధ్వంసం చేయడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏనుగుల భయంతో సమీప ప్రాంతాల ప్రజలు గజగజ వణుకుతున్నారు. పండ్లతోటల రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏనుగులు మామిడి తోటల పై పడి మామిడికాయలు తిని చెట్లను కూల్చివేస్తున్నాయి. బోరు పైపులను విరగ్గొట్టి చెల్లాచెదురు చేస్తున్నాయన్నారు. ఎప్పుడేం జరుగుతుందో తెల్లవారితే ఎవరి తోట నాశనం అయిందని వినిపిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఎండాకాలం వచ్చిందంటే ఏనుగులు మామిడి తోటల పైకి,అరటి తోటల పైకి వచ్చి దాడులు చేస్తున్నాయి. రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఏళ్ళు కష్టపడి తోటలు పెంచుకుంటే ఏనుగులు మామిడి చెట్లను విరిచేస్తున్నాయి.ఏనుగులు దాడులు చేస్తున్నాయి. చేతికొచ్చిన పంటలను ధ్వంసం చేస్తూ అపార నష్టాన్ని కలుగచేస్తున్నాయి.పెనుగాలులకు,మరోపక్క తెగుళ్లకు తట్టుకుని కాపాడుకున్న మామిడి తోటలను ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు కోలుకోలేనంత దెబ్బ తిన్నారు.ఏనుగులు మామిడి తోటలను ధ్వంసం చేయడం వల్ల రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకు పోతున్నారు. మామిడి తోటల సాగుకు ఖర్చు చేసిన డబ్బులు ఏలా తీర్చాలని రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్: చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి సీనియర్ నాయకులు చామర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎల్ఐసి సమీపంలో ఉన్నటువంటి టిడిపి కార్యాలయంలో జగజీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి,అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్,మండల సీనియర్ నాయకులు జి.వి సుబ్బరాజు,టిడిపి మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుహేల్,పార్లమెంట్ మైనారిటీ నాయ కులు కరీముల్లా,విజయ్ నాయుడు,సుబ్రహ్మణ్యం సూర్యనారాయణ రాజు,బుడెన్ సాహెబ్,తులసి నాగేంద్ర, గురు నాయుడు,రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

8,9 తేదీలలో గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పేరంపల్లి పంచాయతీలో వెలసిన గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవం ఏప్రిల్ 8,9వ తేదీ శని,ఆదివారాల్లో జరపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శనివారము సద్దల కూడు నైవేద్యం అమ్మవారికి సమర్పించి, అర్ధరాత్రి అలంకరించిన చాందినీ బండ్లు,కొలాటం, చక్కభజనలతో నిండు తిరుణాలగా మారి భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారు.ఆదివారము ఉదయం బోనాల రూపంలో భక్తులు అమ్మవారికి మొక్కుల రూపంలో చెల్లించుకుంటారు.తిరుణాల సందర్భంగా గత వారం రోజులుగా అమ్మవారిని రెడ్డివరిపల్లె,కోటకాడపల్లె, తాతిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో సోలెం తిప్పుతూ భక్తుల వద్ద నుండి కాయ,కర్పూరం స్వీకరిస్తున్నారు.ఆదివారం సాయంత్రం 3 గంటలకు బండు లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈ పోటిలల్లో ప్రథమ బహుమతి 20000 వేలు, రెండోవ బహుమతి 15000, మూడవ బహుమతి 10000 వేలు నగదును అందజేస్తామని పేర్కొన్నారు.

ఆకలి తీర్చడం అందరి లక్ష్యం కావాలి

విశాలాంధ్ర-చిట్వేలి : పండుగలు ఉత్సవాలు అన్ని రకాల పర్వదినాలలో అన్నదానం చేయడం అందరి లక్ష్యం కావాలని మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ చిట్వేలి శాఖ అధ్యక్షులు కంబగిరి మునిరావు అన్నారు. చిట్వేలి నివాసి ప్రముఖ పెయింటర్ ఆలిశెట్టి. పెంచలయ్య కుమార్తె సంజన పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధలకు, పేదలకు, యాచకులకు ఆహారపొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామాటం. వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ గోపాల్, రమేష్ నాయక్, దాతలు పాల్గొన్నారు.

కళ్యాణం... కడు రమణీయం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పులికుంట గ్రామం రెడ్డి వారిపల్లి శ్రీ కోదండ రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణం కడు కమణీయంగా ఎంతో శోభయమానంగా జరిగింది.బుధవారం చైత్ర మాసం శుక్లపక్షం పౌర్ణమి శుభ పర్వదినం నాడు వేద పండితులు సుబ్రహ్మణ్యం శర్మ, కుమారస్వామిలు సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతారామచంద్రుల ఆదర్శ దాంపత్యం మానవాళికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారధి రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ హరినాథ రెడ్డి దంపతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కళ్యాణంలో రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: బుధవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని మాసాపేట మునిప్ప గారి పల్లెలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేసి సీతారాముల ఆశీస్సులు అందుకొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా కులమతాలకతీతంగా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు చందాలు ఇవ్వకండి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని బస్టాండు కూడలి నందు ఈ నెల 14 వ తేదిన అంబేద్కర్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ మరియు అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ నాయకులు జంబు సూర్య నారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లిఖార్జున రెడ్డి, నందలూరు ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డిల పూర్తి సహకారంతో ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు మండలంలో కొందరు వ్యక్తులు విగ్రహ ఆవిష్కరణ పేర చందాలు రాబడుతూ లక్షల రూపాయలను వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాము ఎవరి దగ్గర చందాలు వసూలు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం లేదని, దాతలు ఈ విషయాన్ని గమనించి ఎవరైనా అంబేద్కర్ విగ్రహం పేర చందాలు వసూలు చేస్తే చందాలు ఇవ్వవద్దని కోరారు. అలా యిచ్చినా తాము బాధ్యులము కాదని కమిటీ నాయకులు జంబు సూర్యనారాయణ, రాజంపేట డివిజన్ ఎస్‌సి, ఎస్‌టి మానటరింగ్ కమిటీ సభ్యులు పెనుబాల నాగసుబ్బయ్య, రాష్ట్ర దళిత ఐక్యవేదిక అధ్యక్షులు కాకి చంద్రమోహన్, కమిటీ సభ్యులు తెలిపారు.

జగజీవన్ రావుకు డిహెచ్‌పిఎస్ నివాళి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: డాక్టర్ బాబు జగజీవన్ రావు జయంతిని పురస్కరించుకుని రాయచోటిలోని స్థానిక డి హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్, జిల్లా కోశాధికారి వండాడి రెడ్డి సుధాకర్ లు జగజీవన రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో తీవ్రమైన కులవ్యవక్షత ఉన్న సందర్బంలోనే కుల వివక్షతను అధిగమించి, భారత ఉప ప్రధాని పదవి చేపట్టటం వరకు ఎదిగారని అన్నారు. ఆయన భారత దేశ ఉత్తమ పార్లమెంటేరియన్ అని కొనియాడారు. సుమారు 30 సంవత్సరాల పాటు వివిధ స్థాయిల్లో పదవి బాధ్యతలను నిర్వర్తించారని అన్నారు. దళిత జాతి ఉద్ధరణకు విశేష సేవలు అందించారని కొనియాడారు.

11న జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లో చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ వైద్యశాల వద్ద 11 ఏప్రిల్ 2023న మంగళవారం ఎమ్మెల్యే ప్రభుత్వ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగే జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కొరకు బుధవారం ఎమ్మెల్యే పనులను పరిశీలించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదలూరు సుబ్బరామరాజు, బిసి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రహ్మణ్యం, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, ఎంపీటీసీలు పందేటి జనార్ధన్ రాజు, రౌఫ్, ఆంజనేయులు, బీసీ నాయకులు సినిమాల మహేష్, వైసీపీ నాయకులు తొండం రాజేంద్ర, వివి కండ్రిక సర్పంచ్ శ్రీరాం వినోద్, నరసరాంపేట వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు నెంబర్ సుంకేసుల రఫీ, వైకోట గ్రామపంచాయితీ సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, మారెళ్ల చందు, కంచర్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని ప్రవేట్ ఆసుపత్రి చికిత్స పొందుతున్న గర్భిణి మమతకు రక్తం తక్కువ ఉండటం వలన మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకులు భూపతి యాదవ్ కు పేషెంట్ బంధువులు చరవాణి ద్వారా సంప్రదించడంతో శ్రీ కాంత్ రెడ్డి రక్తదానం చేశారు. సభ్యులు బాలచందర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన, నాయక్, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర -కలికిరి : ఈరోజు కలికిరి శ్రీనివాస కళాశాలలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం మలతోటి నరేష్ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ నాయకుని ప్రతి ఒక్కరూ తలచుకొని ఆయన అడుగుజాడల్లో ఈ సమాజం కోసం పని చేయాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సాయి , ఉదయ భాస్కర్ , రెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

విశేష సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రామ్: సీపీఐ

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు జగజీవన్ రామ్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సుండుపల్లె పట్టణ కేంద్రంలో 116వ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల దిక్సూచి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఉపాధ్యాయులు ప్రజా సంఘాలు, సిపిఐ నాయకులు పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఆఫ్రిద్, నాగేందర్ నాయక్, క్షత్రియ సేవా సంఘం జిల్లా నాయకులు రెడ్డయ్య రాజు, గిరిజన సమాఖ్య నాయకులు నాగన్న, బహుజన నాయకులు రామచంద్ర వెంకటేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లం నాగేంద్ర, నాగరాజా, చెరువు వెంకటరమణ, నగేష్, ఉపాధ్యాయులు నాగరాజు నాయక్, రాజా నాయక్, సిద్దు నాయక్, చెన్నాయుడు, వెంకట్రామిరెడ్డి, భీమ్లా నాయక్, నాగముని నాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా హరి రామ జోగయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : సీనియర్ రాజకీయ కోవిదుడు, సామాజికవేత్త ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర అభివృద్ధిని కాంక్షించే చాంగండి హరి రామ జోగయ్య జన్మదిన పురస్కరించుకొని చిట్వేలు మండలం రాజారెడ్డి యానాది కాలనీలో కడప, అన్నమయ్య, కాపు సంక్షేమ సేన జిల్లాల కోఆర్డినేటర్. యర్రం శెట్టి మస్తాన్ రాయలు ఆధ్వర్యంలో గిరిజనులకు చీరలు వస్త్రాలు పంపిణీ చేశారు. మస్తాన్ రాయలు మాట్లాడుతూ జోగయ్య నాటి తరం - నేటి తరం రాజకీయాలకు వారధి వంటి వారు చట్టసభల సభ్యునిగా మంత్రిగా తాను నిర్వహించిన పదవులకు వన్నెతెచ్చారన్నారు. రాజకీయాల్లో ధైర్యం మనోనిబ్బరం ఆత్మ అభిమానంతో ఎలా పని చేయవచ్చో ఆయన ఎనిమిదిన్నర దశాబ్దాల వయసులో కూడా విశ్రాంతికి పరిమితం కాకుండా ఆయన ఇప్పటికీ చేస్తున్న రాజకీయ శ్రమ కొనియాడతగినది. ఈసారి ఆయన తన జన్మదినాన్ని అణగారిన వర్గాల మధ్య జరుపుకోవడం ఆయనలోని సామాజిక వచ్చినయానికి నిదర్శనంగా భావిస్తున్నాను ఆయనకు ఆ భగవంతుడు ఆరోగ్యాన్ని సంపూర్ణ ఆయుష్షును ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మాదాసి నరసింహ, మాదాసు శివ, హరి, కాపు సంక్షేమ సేన నాయకులు, గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 116వ జన్మదిన వేడుకలను అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరు గిరీష పి.ఎస్. ఆదేశాల మేరకు బుధవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. జిల్లా ఎస్.సి. సంక్షేమ మరియు సాధికారత అధికారి డి.జాకీర్ హుస్సేన్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి అబ్బులాం, ఇతర జిల్లా అధికారులు, సంబంధిత సహాయ సంక్షేమ, వసతి గృహ అధికారులు, జిల్లాలోని విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఇతర ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు, అతిధులు జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతాలాపన అనంతరము డా. బాబు జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన విశిష్ట సేవలు స్వాతంత్ర్య పోరాటము, న్యాయ శాఖ మంత్రిగా, ఇతర శాఖలలో దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. కార్యక్రమాన్ని విజయవంతముగా ముగించడము జరిగినదని జిల్లా ఎస్.సి. సంక్షేమ మరియు సాధికారత అధికారి డి.జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు.

ఘనంగా హరిరామ జోగయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి లో కాపు సంక్షేమ సేన కార్యాలయంలో సీనియర్ రాజకీయ నాయకులు, సామాజికవేత్త ,ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షించే చేగొండి హరిరామ జోగయ్య జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కురువృద్ధులు.కాపుల సంక్షేమం కోరుకొనే నిస్వార్థజీవి కాపు రాజ్యాధికారం కోసం 85 ఏళ్ల వయసులో కూడా తన శక్తికి మించి పనిచేస్తున్న కాపు నాయకులు జోగయ్య నాటి తరం నేటి తరం రాజకీయాలకు వారధి వారు చట్టసభల సభ్యునిగా మంత్రివర్యునిగా తాను నిర్వర్తించిన పదవులకు వన్నె తెచ్చారన్నారు. రాజకీయాలలో ధైర్యం మనోనిబ్బరం ఆత్మభిమానం తో ఆయన ఆచరించి చూపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షురాలు రెడ్డి రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు బుద్దా శరత్ బాబు రాయల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి ప్రసాద్, అనిల్ కుమార్ రాయల్, మంజునాథ, సుదర్శన్, బాలాజీ, నాగేంద్ర లుతదితరులు పాల్గొన్నారు.

యువకుడిని ఆదుకున్న జిన్నా సేవా సంస్థ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకు చెందిన నరసింహ అనే వ్యక్తి స్టోర్ బియ్యం పంపిణీ చేసే వాహనాన్ని నడుపుకొని జీవనం సాగించేవాడు. డ్యూటీ లో భాగంగా వాహనం నడుపుకొని వెళ్తుండగా ఉన్నపలంగా ద్విచక్ర వాహనం అడ్డు రావడంతో వాహనాన్ని తప్పించబోయి యాక్సిడెంట్ కు గురి కావడం జరిగినది. యాక్సిడెంట్లో తన కుడికాలు దెబ్బతిని మోకాలు ఆపరేషన్ చేయడం జరిగినది. ఆపరేషన్ కారణంగా ఆయన మంచానికి పరిమితం కావడంతో జీవనం సాగించడం చాలా భారంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న "జిన్నా సేవా సంస్థ" బాధితుని ఇంటి వద్దకు వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించి ఆత్మస్థైర్యాన్ని నింపి తోడ్పాటు అందించినట్లు సంస్థ వ్యవస్థాపకులు జిన్నా షరీఫ్ తెలిపారు.

అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామయ్య కల్యాణం

- వేలాదిగా హాజరైన భక్తులు
- భక్తులందరికి ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ
- రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు

విశాలాంధ్ర-కడప బ్యూరో, ఒంటిమిట్ట : వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు. రాములవారి కల్యాణానికి సంబంధిం చి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని రాత్రి 7 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. 8 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూర్ణిక పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది.

వైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర

స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.

భక్తులందరికి ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ

కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు.

పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు

ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి కల్యాణం సందర్భంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున బుధవారం ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రమంత్రికి టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దంపతులు, ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు మంత్రికి తలపాగా కట్టి పళ్లెంలో పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ఉంచారు. మంత్రి దంపతులు వీటిని ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి

ఆలయంలో అర్చకులకు అందించి స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు శేషవస్త్రం అందించి వేదాశీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు టీటీడీ అథితి గృహం వద్ద టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి, జేఈవో లు శ్రీమతి సదా భార్గవి, వీర బ్రహ్మం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులతో పాటు మంత్రులు కొట్టు సత్యనారాయణ, రోజా, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు ,ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, శాసన సభ్యులు మేడా మల్లిఖార్జున రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బు రాజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన టీచర్

దెబ్బలకు తాళలేక ఇంటికి పరుగులు తీసిన విద్యార్థిని

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: విద్యార్థులకు బాగా చూసుకోవాల్సిన ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించి విద్యార్థులను కొట్టకూడదని నిబంధనలు ఉన్న నిబంధనలను పక్కనపెట్టి ఓ ఉపాధ్యాయురాలు మూడో తరగతి చదువుతున్న చిన్నారిని చితకబాదిన సంఘటన అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట బాలికల ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన వెంకట్రమణ కుమార్తె గోపిక 9 సంవత్సరాలు బాలికల ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నది బుధవారం పాఠశాలలో లెక్కలు సరిగా చెప్పలేదని ఆగ్రహించిన టీచర్ కట్టితో బాగా చితకబాదడంతో ఆ విద్యార్థిని ఆ దెబ్బలకు తాళలేక ఏడ్చుకుంటూ ఇంటికి పరుగులు తీసింది తల్లిదండ్రులు విద్యార్థిని ఏమి జరిగిందని ఆరతీయగ శరీరంపై ఉన్న దెబ్బలను వారికి చూపించింది దీంతో తల్లిదండ్రులు వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్సలు చేయించారు అనంతరం ప్రధానోపాధ్యాయురాలను ప్రశ్నించగా పాఠశాలలో ఇలాంటి జరగవని వారిపై బోఖాయించింది అనంతరం వారు స్థానిక విలేకరులతో విషయం తెలపగా విలేకరులు ప్రధానోపాధ్యాయురాలును వివరణ కోరగా మా పాఠశాలలో ఇలాంటివి మామూలేనని నిర్లక్ష్యం గా సమాధానం తెలిపింది మరి కొంతమంది తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులపై చితకబాదుతున్న ఉపాధ్యాయురాలు పై సంబంధింత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు వీటిపై అధికారులు స్పందించాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బుధవారం పుంగనూరు మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని చంద్రమాకులపల్లి పంచాయతీ, ఎల్లారుబైలుకు చెందిన దంపతులు గోవిందు31 అతని భార్య ప్రమీల27 సొంత పని మీద బైకులో పుంగనూరుకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని వనమల దీన్నే వద్ద ఎదురుగా వస్తున్న ఆటో బైక్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ దంపతులను 108 సిబ్బంది మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు. ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

8, 9 తేదీలలో కెరీర్ గైడెన్స్, ఎడ్యుకేషన్ ఫెయిర్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈనెల 8, 9వ తేదీలలో కడప నగరం మద్రాస్ రోడ్ లోనీ వైయస్సార్ ఆడిటోరియం లో చెన్నై తెలుగు స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, ఎడ్యుకేషన్ ఎక్స్ పో, ఎడ్యుకేషన్ ఫెయిర్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెన్నై తెలుగు స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం స్థానిక వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు కోర్స్ పూర్తయిన తర్వాత ఏ కోర్సులో చేరితే ఉద్యోగ అవకాశాలు ఉంటాయో, కోర్సు ఎలా ఎంచుకోవాలి, ఏ ఏ యూనివర్సిటీ, కాలేజీలలో ఎలా అడ్మిషన్ పొందాలి అనే సమాచారం కోసం ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా ఫారిన్ యూనివర్సిటీలలో కూడా ఎలా అడ్మిషన్ పొందాలి అనే అంశాలు తెలుసుకోవచ్చని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ లు సంస్థ ద్వారా అందిస్తామన్నారు. అలాగే అదే రోజు నిర్వహించే యూనివర్సిటీ మెరిట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్రాసి అందులో క్వాలిఫై అయిన విద్యార్థులకు ఫీజులో రాయితీ కలదనీ అన్నారు. శని, ఆదివారము లలో జరిగే రెండు రోజుల సదస్సులు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదస్సుకు హాజరు అయి మీ సందేహాలను కాలేజీ ప్రతినిధులతో నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ హెల్ప్ లైన్ కొరకు 9515181140, 7287828659 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో రామిరెడ్డి,సాయి చైతన్య, అర్జున్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధినేత ఎన్ వి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన కమలాపురం ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక దర్గా -ఏ- గఫారియా మహోత్సవం నాలుగో రోజుల్లో భాగంగా మొదటి రోజు ఘనంగా నిషాన్ జెండాతో మొదలైంది. గ్రామ పెద్దలు. కుల మతాలకతీతంగా హిందూ ముస్లిం సోదరులు ఐక్యమత్యంగా జరుపుకునే 103 వ ఉరుసు ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా పండుగ వాతావరణంలో సాగుతుంది. నగరంలోని తాలిం నుంచి నిషాన్ జెండా దర్గా పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రారంభమైన పక్కిర్ల విన్యాసాలు డప్పు వాయిద్యాలు పాటు బాణాసంచాతో దర్గా- ఏ- గఫారియా దర్గా ఆవరణంలో నిషాన్ జెండాను ప్రతిష్టించారు. కనులారా తిలకించేందుకు ముస్లిం సోదరులు హిందువులు పెద్ద ఎత్తున దర్గాకు చేరుకొని చక్కెర సదింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీ ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న పలువురు నాయకులు

విశాలాంధ్ర-బద్వేల్ : శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్సీ డీ.సీ గోవిందరెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైసీపీ స్టేట్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర రాంరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మానవతా అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, వాకమల్ల నారాయణరెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాకమల రంగారెడ్డి, పంగా చెన్న కృష్ణారెడ్డి తో పాటు పలువురు కమిటీ సభ్యులు సాదర్వంగా ఆహ్వానం స్వామీ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలవ పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర- మదనపల్లి: పొలం పనులకు వెళ్ళమని చెప్పిన తల్లిదండ్రుల మాటలకు మనస్థాపంతో రసం తాగి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మదనపల్లి మండలం వేంపల్లి లో బుధవారం చోటు చేసుకున్న ఘటనపై పోలీసుల కథనం.. వేంపల్లి కి చెందిన భాస్కర్ కుమార్తె భార్గవి17 మదనపల్లిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. వ్యవసాయ పనులకు వెళ్లలేదని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఉన్న పాడి ఆవులకు కొట్టే పిడుదల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులకు బాధితురాలిని చికిత్స నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా పత్రి అత్యవసర విభాగం వైద్యులు మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే బెంగుళూరుకు తరలించారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలపై అధికారులను అడిగితే తప్పా?

వైసీపీ నేతలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని ప్రజా సమస్యలను, భూ సమస్యలపై స్థానిక తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డిని కార్యాలయం వద్దకు వెళ్లి జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, వైకాపా సర్పంచులు పెద్దిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డి కార్యకర్తలతో మండలంలో జరుగుతున్న భూ అసైన్‌మెంట్ సమస్యలను అడిగేందుకు తహసీల్దార్‌ను అడగడంతో ఆయన వైసీపీ నాయకులను డొనేషన్ రూపంగా తహసీల్దార్ కార్యాలయానికి నిధులు ఇవ్వాలని అడగడంతో ప్రజల వద్ద నుండి వసూలు చేయడం తప్పు కదా అని అడగడంతో తను వేరే రూపంగా ఆయన కార్యాలయం నుండి బయటికి వెల్లండి అనే రూట్లో మాటలు చెప్పారు. ఇంతమంది కార్యాలయంలోకి రావద్దని అనడంతో వైసీపీ నేతలు కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని వ్యవసార ఎరువుల గోడలకు స్థలాన్ని కేటాయించారని ఆ స్థలంలో వెల్లడానికి దారిని లేకుండా కాంపౌండ్ వాళ్లను కట్టడం సరికాదని అడగడంతో స్థలం మాది మేము మీకు ఇవ్వడం లేదని సమాధానం ఇచ్చారన్నారు. దానిపై నేతలు ఒక అధికారి ఆ విధంగా మాట్లాడటం సరికాదనడంతో దౌర్జన్యానికి వచ్చారని గ్రూప్‌లో మెసేజ్‌లను పెట్టడం సరికాదని బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, వైకాపా అధ్యక్షులు రత్నకుమార్‌యాదవ్, సర్పంచులు పెద్దిరెడ్డి చిన్నఓబుల్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమస్య వారు మాట్లాడుతూ తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయొద్దని, దయచేసి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని డొనేషన్ రూపంగా ప్రజలకు ఇబ్బంది పెట్టవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు దుగ్గిరెడ్డి పాలరామిరెడ్డి, మోహన్‌రెడ్డి, కన్వీనర్ జోగయ్య, నాగార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ వివరణ: తన కార్యాలయంలోకి బి.మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరి సుబ్బారెడ్డి, సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డితో పాటు మరి కొంతమంది వైకాపా నాయకులు అసైన్‌మెంట్ సమస్యలపై మాట్లాడటం వాస్తవమే అని, వారిని కొంత డొనేషన్ అడగటం వాస్తవమేనని, ప్రజల వద్ద సొమ్మును తీసుకొని కార్యాలయంలో పనిచేయడం సరికాదని మందలించారన్నారు. కొంత అసహనం వ్యక్తం చేసినట్లుగా కార్యాలయం వద్ద పనులను ఆపవాళ్లని అడగడంతో ఎందుకు ఆపుతారని కొంత నాయకుల మధ్య అధికారి మధ్య జరిగాయన్నారు. ఈ సమస్యలు వీడియోలు సెల్‌ల ద్వారా మెసేజ్‌లు రావడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారు నిర్ణయాన్ని బట్టి నడుచుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో "వీణ విజయరామరాజు వర్ధంతి బాబు జగజీవన్ రామ్ జయంతి"

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమా మిళ్ల లోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య ఆధ్వర్యంలో "వీణ విజయరామరాజు వర్ధంతి బాబు జగజీవన్ రామ్ జయంతి" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ కన్వీనర్ కె. పుల్లయ్య మాట్లాడుతూ వీణ విజయరామ రాజు కడప జిల్లా వేంపల్లి మండలంలో జన్మించి, ఉపాధ్యాయశిక్షణ పూర్తి చేసుకొని తండ్రి కరస్పాండెంట్ గా ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో అధికారుల పెత్తనం, యాజమాన్యాల ఇష్టారాజ్యం పోయి ఉపాధ్యాయుడికి కనీస హక్కులు ఉండాలని ఉద్యమబాట పట్టారన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మనకు సెలవులు, వేతనాలు, పెన్షన్‌తో పాటు బతకలేక బడిపంతుల స్థాయి నుండి బతుకు నేర్పే ఉపాధ్యాయుడి స్థాయిగా నిలబెట్టారన్నారు.బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తిని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ వాకా చంద్రశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జి.పి.కుల్లాయప్ప, టీ. విజయభాస్కరుడు, జిల్లా ఉపాధ్యాయ కమిటీ కన్వీనర్ ఎం. రాజగోపాల్, పోరుమామిళ్ల, కాశినాయన మండలాల అధ్యక్షులు వి.వి.కృష్ణారెడ్డి, యు. సుబ్రహ్మణ్యం, కాశినాయన మండల ప్రధాన కార్యదర్శి బి. రఘురాం రెడ్డి, రీజినల్ కో-కన్వీనర్ కె.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు వి.జనార్దన్ శెట్టి, బి. సుబ్బారెడ్డి, రమణయ్య, డిఎల్ చంద్రశేఖర్, కె.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదనం ఉట్టిపడేలా రాములవారి కల్యాణవేదిక

ప్రత్యేకంగా వరి గింజలతో మండపం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కల్యాణవేదికను అందంగా తీర్చిదిద్దారు. వేదిక రంగురంగుల పుష్పాలు, ఫలాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు ఫలపుష్పాల అలంకరణ చూసి ముగ్ధులయ్యారు. ప్రత్యేకంగా వరి గింజలతో మండపం ఏర్పాటు, చెరుకులు, టెంకాయ గెలలు, టెంకాయపూత, అరటి ఆకులు, మామిడాకులు, మామిడికాయలు, ఆస్ట్రేలియా ఆరెంజ్, వాషింగ్టన్ ఆపిల్, ద్రాక్ష, చిలకలు, తదితర ఫలాలు, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు. ఇందుకోసం 4 టన్నుల సంప్రదాయపుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్ వినియోగించారు. టీటీడీ ఉద్యానవన విభాగం సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు పర్యవేక్షణలో మూడు రోజులపాటు 60 మంది అలంకరణ నిపుణులు, 30 మంది టీటీడీ సిబ్బంది ఇందుకోసం పనిచేశారు.

డీఈవోను సత్కరించిన రూట నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నూతనంగా వైఎస్ఆర్ జిల్లా విద్యా శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన వై.రాఘవరెడ్డిని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షాహిదుల్లా, రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్, రాష్ట్ర డైరీ కమిటీ చైర్మన్ అబ్దుల్ హకీమ్ సాహెబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్‌లు బుధవారం మధ్యాహ్నం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఘనంగా సత్కరించి, రూట డైరీ, క్యాలండర్‌లు బహూకరించారు. ఈ సందర్భంగా డీఈవో రాఘవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో ఉర్దూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, ఉర్దూ విద్యా సంస్థల , ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రూట సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని, ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథరెడ్డి, రూట రాష్ట్ర డైరీ కమిటీ కో చైర్మన్ సయ్యద్ సిరాజుద్దిన్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అఫ్జల్ బాషా, రాష్ట్ర అకాడమిక్ రివ్యూ కన్వీనర్ షాహబుద్దిన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి జుబైర్ అహ్మద్, నగర శాఖ అధ్యక్షులు అలి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాల ఆవరణంలో గురువారం ఉదయం 10 గంటలకు వైయస్సార్ ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ లు మారు జోళ్ల శ్రీనివాసులు రెడ్డి నారద బ్రదర్స్ మహమ్మద్ సాదిక్ ఏపిఎం అపర్ణలు తెలిపారు. ఈ సంబరాలకు కమలాపురం శాసనసభ్యుడు పి రవి రెడ్డి తనయుడు చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి సభ్యుడు నరేన్ రామానుజన్ రెడ్డి తో పాటు పలువురు అతిథులు అధికారులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు. వైయస్సార్ ఆసరా చెక్కులను వారు చేతుల మీదుగా పంపిణీ చేస్తారని తెలియజేశారు. అంతకుముందే మండల అభివృద్ధి కార్యాలయం లోని సభ నిర్వహిస్తున్న స్థలాన్ని స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సభ్యుడు మర్రి సుబ్బన్న నైస్ రా రెడ్డి గంగరాజు జిలాని కృష్ణారెడ్డి కొండారెడ్డి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సాయి సాంకేతిక -2కె23 సింపోజియం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం సాయి సాంకేతిక - 2కె23 నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్టీయూ ప్రొఫెసర్ ఎమ్, సి రాజు శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సదస్సుకు ఉమ్మడి కడప చిత్తూరు జిల్లాల వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి 120 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రొఫెసర్ రాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతుల ప్రాముఖ్యతను వివరిస్తూ గణితం అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు మూలమని కావున గణిత శాస్త్రం పై పట్టు సాధిస్తే సాఫ్ట్వేర్ రంగం ఉద్యోగ పోటీ పరీక్షలలో రాణించగలుగుతారని అభిప్రాయపడ్డారు. డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే కోర్సు ప్రణాళికను సిద్ధం చేసుకొని అత్యధిక మార్కులు సాధించాలని టెక్నికల్ సింపోజియం నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి, చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఆత్మన్యూనతాభావం తొలగి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం జరుగుతుందని వివరించారు .ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవర్చు కోవాలని

సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో ,ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో , అఖిల భారత సర్వీసులు, బ్యాంకింగ్ సంస్థల యందు, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిర పడ్డారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతి సంస్థల యందు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. గత 21 సంవత్సరాలనుండి రాయలసీమ రీజియన్లో సాంకేతిక విద్యలో ఎన్నో గోల్డ్ మెడల్స్, ప్రతిభ అవార్డులను సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని తెలియజేశారు. ఈ సదస్సు కన్వీనర్ డాక్టర్ నాగేంద్ర గారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండి ఇటువంటి టెక్నికల్ సింపోజియం నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో ,ప్రశంసాపత్రాలు, మరియు జ్ఞాపికలను బహూకరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం సేవా కార్యక్రమాలు: పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం సేవా కార్యక్రమాలలో పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా చురుగ్గా పాల్గొంటున్నారు. హబీబ్ భాషా తొలి నుంచి పెద్దిరెడ్డి కుటుంబానికి నమ్మిన బంటుగా వారిని ఆదర్శంగా తీసుకుంటూ సూచనలను తప్పకుండా పాటిస్తూ పలు సేవా కార్యక్రమాలలో మమేకమై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్న ఏకైక పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా కే సాటి అయినది. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాలు పైబడిన పీలేరు సర్పంచ్ గా పేరు ప్రఖ్యాతులు పొందిన హబీబ్ భాషా కు విశాలాంధ్ర కలిసింది.ఈ సందర్భంగా హబీబ్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి తను నమ్మిన బంటునని వారిని ఆదర్శంగా తీసుకుంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని బలోపేతం చేస్తూ వారి వద్ద తగిన ప్రాధాన్యం మరియు సముచిత స్థానం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ తరుణంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఏపీడిఎంసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, పీలేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, శ్రేణులు,నాయకుల ఆశీర్వాదాలతో అతి చిన్న వయస్సు వాడైన తనను పీలేరు సర్పంచ్ గా ఏకగ్రీవంగా పీలేరు ప్రజల ఆశీస్సులతో ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పీలేరు పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ పీలేరు పట్టణంలోని ఏ వీధిలోనైనా, ఏ వార్డులోనైనా సమస్య వస్తే తక్షణమే అక్కడికి వెళ్లి ఆ సమస్యకు తగిన పరిష్కారం చేస్తున్నానని అన్నారు. తమ రాజకీయ గురువులు దైవ సమానులైనటువంటి పెద్దిరెడ్డి కుటుంబానికి తను ఎప్పుడు అనునిత్యం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా హబీబ్ భాషా పేర్కొన్నారు. వారిని ఆదర్శంగా తీసు కుని పీలేరు పంచాయతీ అభివృద్ధి కొరకు తాను ఎనలేని కృషితో పాటు తోడ్పాటు అందించడం జరుగుతున్నదని అన్నారు. వీధిలైట్లు, వారపు సంత, రోడ్ల మరమ్మత్తులు, నీటి సమస్యలు, దినసరి కూరగాయల మార్కెట్ లోని సమస్యలు,పంచాయతీ పరిధిలోని ఏ సమస్యనైనా మంత్రి,ఎంపి,ఎమ్మెల్యే దృష్టిలకు తీసుకెళ్లి తక్షణమే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.అలాగే బుధవారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పీలేరు పట్టణంలోని అన్ని మసీదులలో డస్ట్ బిన్లతో పాటు ఐదు కిలోల బ్లీచింగ్ పౌడర్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఆయన జయంతిని నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా తో పాటువైయస్సార్ పార్టీ నాయకులు పీలేరు నియోజకవర్గం అబ్జర్వర్ సహదేవరెడ్డి,కడప గిరి,అంధ,చక్రి, కాలనీ చిన్నా,దావూద్, షకీర్, షబీర్, నాగార్జున,వెంకటేష్, వార్డుమెంబర్లు కదర్ ఏ సచిన్,ముతవల్లిలు అల్ఫాడిన్, గడి బాషా, మస్తాన్, చాన్‌బాషా, షంషీర్, యాసిన్,మహబూబాషా, రియాజుల్లా, రఫీ,అస్లాం,రెహమాన్,అల్భక్షు పాల్గొన్నారు.